# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కోనాయిపల్లి సర్పంచ్.. ప్రతి ఆడపిల్లకు రూ. 2,100 ఆర్థిక సాయం

**ఆశ్వి అప్డేట్స్ కొండపాక:**

కుకునూర్ పల్లి మండలం కోనాయిపల్లి గ్రామంలో సర్పంచ్ పిట్ల మంజుల రాములు, ప్రముఖ నాయకులు సిద్ధంకి ప్రభాకర్ రెడ్డి తమ ఉదారతను చాటుకున్నారు. గ్రామానికి చెందిన పంజాల మల్లేశం దంపతులకు కవల ఆడపిల్లలు జన్మించగా, వారి 21వ రోజు వేడుకల సందర్భంగా తాము గతంలో ఇచ్చిన హామీ మేరకు ఇరు నాయకులు చెరో రూ. 2,100 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సర్పంచ్‌గా గెలిచిన తర్వాత మొదటిసారిగా ఈ కవల ఆడపిల్లలకు చెక్కును పంపిణీ చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ నాయకులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా పి.ఆర్.ఏ ఫౌండేషన్' ఏర్పాటు చేసినట్లు వారు ప్రకటించారు. ఈ ఫౌండేషన్ ద్వారా ఇకపై కోనాయిపల్లి గ్రామంలో జన్మించే ప్రతి ఆడపిల్లకూ ఆమె 21వ రోజున రూ. 2,100 ఆర్థిక సాయాన్ని నిరంతరాయంగా అందజేస్తామని స్పష్టం చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, ఆడపిల్లల పుట్టుకను గౌరవిస్తూ భరోసానిచ్చిన నాయకులపై గ్రామస్తులతో పాటు సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.



# శిథిలావస్థలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్





- **పైకప్పు కూలడంతో భయాందోళనలో కాలనీవాసులు**
- **కొత్త వాటర్ ట్యాంక్ నిర్మించాలని స్థానికుల డిమాండ్**

**ఆశ్వి అప్డేట్:**
**నారాయణపేట జూన్ 12**

నారాయణపేట జిల్లా మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలోని అమరగడ్డ మూడో వార్డులో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ వాటర్ ట్యాంక్ ప్రస్తుతం శిథిల స్థితిలో ఉండగా, ఇటీవల దాని పైకప్పు కూలిపోవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. స్థానికుల కథనం ప్రకారం, గురువారం అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా వాటర్ ట్యాంక్ పైకప్పు కూలిపోవడంతో భారీ శబ్దాలు వినిపించాయి. దీంతో చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోయినా, ఈ ఘటనతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు.

శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్ సమీపంలో అనేక కుటుంబాలు నివసిస్తున్నాయని, చిన్నారులు నిత్యం అక్కడే ఆడుకుంటూ ఉంటారని స్థానికులు తెలిపారు. ట్యాంక్ మరింత కూలిపోయే ప్రమాదం ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయంతో జీవిస్తున్నామని వారు వాపోయారు. ఈ సందర్భంగా స్థానికులు నిరసన వ్యక్తం చేస్తూ, ప్రమాదకరంగా మారిన పాత వాటర్ ట్యాంక్‌ను తొలగించి, ఆధునిక సౌకర్యాలతో కొత్త మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్‌పై సాంకేతిక నిపుణులతో పరిశీలన జరిపించి, ప్రమాద నివారణ చర్యలు తీసుకోవడంతో పాటు పునర్నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల భద్రత దృష్ట్యా అధికారులు అత్యవసర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.



# ప్రకృతిని కాపాడటం మన అందరి బాధ్యత: సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య

**ఆశ్వి అప్టేట్స్ కొండపాక:**

ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని కుకునూర్ పల్లి సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య అన్నారు. శుక్రవారం కుకునూర్ పల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలకు ఇస్తరాకులలో అల్పాహారం, మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలనే ఉద్దేశంతోనే కూలీలకు విస్తరాకులలో అల్పాహారం అందించినట్లు తెలిపారు. ఈ ఎండ తీవ్రత దృష్ట్యా కూలీల సౌకర్యార్థం మజ్జిగ అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో రాంప్రసాద్ , ఉపసర్పంచ్ దోంతి సత్యం, బిఆర్ఆస్ నాయకులు మల్లం ఐలయ్య . పంచాయితీ కార్యదర్శి స్వప్న రెడ్డి , పిల్డ్ అస్టెంట్ రాజయ్య నాయకులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.





# అధికారులను కదిలించిన శంకరాచారి

- **నేరడ–గాజిరెడ్డిపల్లి బ్రిడ్జి సమస్యపై ఎమ్మార్వోకు వినతి**
- **రైతుల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన బీజేపీ నాయకుడు**
- **ఘటనాస్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ, ఆర్&బి, ఇరిగేషన్ అధికారులు**
- **బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం**

**స్పెషల్ కరస్పాండెంట్,**
**జూన్ 12 (ఆశ్వి అప్డేట్స్):**

చిట్యాల మండలం నేరడ-గాజిరెడ్డిపల్లి గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణ సమస్య పరిష్కారానికి బీజేపీ సీనియర్ నాయకుడు కాసోజు శంకరాచారి కీలకంగా వ్యవహరించినట్లు స్థానిక రైతులు పేర్కొన్నారు. బ్రిడ్జి లేకపోవడంతో దిగువ ప్రాంతాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాగునీటి సరఫరా సైతం దెబ్బతింటోందని గత కొంతకాలంగా పోరాటం చేస్తున్న శంకరాచారి స్థానిక ఎమ్మార్వో విజయ్ కుమార్‌ను కలిసి ప్రజలు వినతిపత్రం అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. సమస్య తీవ్రతను వివరించి, బ్రిడ్జి నిర్మాణం ఆలస్యం అయితే వందల ఎకరాల సాగుభూములు నష్టపోయే ప్రమాదం ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. శంకరాచారి చొరవతో ఆర్&బి, రెవెన్యూ, ఇరిగేషన్, శాఖ అధికారులు ఘటనాస్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. నేరడ-గాజిరెడ్డిపల్లి మార్గంలో బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు. సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాసోజు శంకరాచారి మాట్లాడుతూ, రైతాంగ ప్రయోజనాల కోసం రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తున్నామని తెలిపారు. కొందరు స్వయంఘోషిత నాయకులు వాస్తవాలను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సిమెంట్ పైపుల అమ్మక వ్యవహారం, నిధుల దుర్వినియోగంపై స్పష్టత ఇచ్చేందుకు సోకాల్డ్ నాయకులు సిద్ధంగా ఉన్నారా అంటూ సవాల్ విసిరారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి స్పందించేలా చేసిన కాసోజు శంకరాచారి, ఎమ్మార్వో విజయ్ కుమార్, ఇరిగేషన్ అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. నేరడ-గాజిరెడ్డిపల్లి బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు తమ ప్రయత్నాలు, పోరాటం కొనసాగుతాయని శంకరాచారి స్పష్టం చేశారు.



# విశ్వతేజ జూనియర్ కళాశాల విద్యార్థులు స్టేట్ ఫస్ట్ ర్యాంక్

- **ఇంటర్ సప్లమెంటరీ ఫలితాల్లో బాలికలదే హవ-**
- **ప్రిన్సిపాల్ కోడారి రాజు-**

**గజ్వేల్ జున్ 12,( ఆశ్వి అప్డేట్స్)**

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు బాలికలదే అత్యుత్తమ ఉత్తీర్ణత శాతంతో పై చేయి సాధించారు అని ప్రిన్సిపాల్ కోడారి రాజు అన్నారు తెలంగాణ ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ ఫలితాలు గురువారం విడుదలైన ఇంటర్మీడియట్ సప్లమెంటరీ ఫలితాల్లో సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లో స్థానిక విశ్వతేజ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులతో టాపర్లుగా నిలిచారు ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎం సంహిత వి అలేఖ్య 468/470 మార్కులతో రాష్ట్రంలో ప్రథమ ర్యాంకు సాధించారు అదే విభాగంలో జె స్వాతిక ,పి ప్రశాంతి ,బి మల్లికార్జున్ 467/470, మార్కులతో రాష్ట్రంలో ద్వితీయ ర్యాంకు సాధించారు బైపిసి విభాగంలో ఎస్ అక్షర సాయి 434/440, మార్కులతో రాష్ట్రంలో ఐదవ ర్యాంకు సిఈసి విభాగంలో పి అనన్య 490/500 మార్కులతో కళాశాల టాపర్గా నిలిచింది అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కోడారి రాజు కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ శ్రీనివాస్ డైరెక్టర్లు బి చందు గౌడ్ బాలయ్య శ్రీనివాస్ రెడ్డి లు అభినందించారు





# సంగుపల్లి పాత కుంట శిఖం భూమి అన్యాక్రాంతం

- **కుంట శిఖం భూమి కాపాడాలని ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేత**

**గజ్వేల్ జున్ 12, (ఆశ్వి అప్డేట్స్)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని సంగుపల్లి గ్రామంలో పాత కుంట శిఖం భూమి అన్యాక్రాంతం అవుతుందని శిఖం భూమి కాపాడాలని శుక్రవారం గజ్వేల్ లో ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన కౌన్సిలర్ నక్క సంతోషి రాములు గౌడ్, గ్రామస్తులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత కుంట సర్వేనంబర్ 671 లో 30 ఎకరాల 19 గుంటలు,సంఘమైన కుంట సర్వేనంబర్ 726 లో 17 ఎకరాల 35 గుంతలు కలదు ఈ యొక్క కుంటల పక్కన ఉన్న స్థలాలను కొంత మంది సాగు చేస్తూ భూమిని అన్యాక్రాంతం చేస్తున్నారని అధికారులు వెంటనే భూమిని కాపాడాలని కోరుకుంటూ వినతి పత్రం సమర్పించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో నక్క రేగొండ, శ్రీనివాస్ గౌడ్,యాదగిరి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు



# బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి...

- **సర్పంచ్ నాగభూషణం**

**చిన్న శంకరంపేట**
**జూన్ 12**
**ఆశ్వి అప్డేట్స్...**

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సర్పంచ్ నాగభూషణం తల్లిదండ్రులకు సూచించారు, శుక్రవారం మండల పరిధిలోని గజగట్లపల్లిలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ నాగభూషణం మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్నారని, బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తెలిపారు, విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్స్, నోటుబుక్కులు, పుస్తకాలను, అల్పాహారం, నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గాలయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఏర్పాటుచేసిన మేధావుల సదస్సుకు హాజరైన మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్

**ఆశ్వి అప్టేట్స్**



కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ గారితో భారతీయ జనతా పార్టీ ఏర్పాటుచేసిన మేధావుల సదస్సుకు హాజరైన మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..2014లో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత అనేక సందర్భాల్లో ఆయనతో ప్రత్యక్షంగా సమావేశాల్లో పాల్గొన్న జ్ఞాపకాలు నాకు ఉన్నాయి. ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో జీఎస్టీ సమావేశాలలో పాల్గొన్నాను. ఒకప్పుడు భారత దేశం ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకులు వరల్డ్ బ్యాంకులో అప్పులు ఇస్తే తప్ప అభివృద్ధి చేయలేని దుస్థితి ఉండేది. నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కాంగ్రెస్ పార్టీవి ఎప్పుడు ఎలక్షన్ ఓరియెంటెడ్ తప్ప పబ్లిక్ ఓరియంటెడ్ పాలసీలు లేవు. రెండోసారి ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత కూడా జిఎస్టిని అమలు చేయలేకపోయారు. ఒకే దేశం ఒకే పన్ను విధానం ఉండాలని నరేంద్ర మోడీ గారు జీఎస్టీ ని అమలు చేసి చూపించారు. జీఎస్టీ అమలు కోసం 29 రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కమిటీ వేసి మమ్మల్ని స్టడీ కోసం ఆస్ట్రేలియాకు పంపించారు. మా దగ్గర టాక్స్ ని అమలు చేసిన ప్రభుత్వం ఓడిపోయింది, భారతదేశంలో అక్షరాస్యత తక్కువ, పన్ను కట్టే వారి సంఖ్య తక్కువ అలాంటి దేశంలో జీఎస్టీని ఎలా అమలు చేయగలుగుతారు అని మమ్మల్ని ప్రశ్నిస్తే మా ప్రధాని నిబద్ధతతో ఉన్నారు ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని సమాధానం మేము వారికి చెప్పాము. నరేంద్ర మోడీ నిర్ణయాలు ఎంత బలంగా ఉంటాయో అనడానికి జీఎస్టీ అమలు ప్రత్యక్ష ఉదాహరణ. జిఎస్టి వసూళ్లు మొదటి నెలలో 73 వేల కోట్ల అయితే ఇప్పుడు అది నాలుగు లక్షల కోట్లకు చేరుకుంది. నేను వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కరోనా సమయంలో ప్రతి వారం నరేంద్ర మోడీ గారితో వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొనే అవకాశం వచ్చింది. కరోనాను తలుచుకుంటే దుఃఖం వస్తుంది. అమెరికా అధ్యక్షుడు, ఇరాన్ ప్రధాని,లండన్ ప్రెసిడెంట్ దేవుడా మా ప్రజలను కాపాడు అని మొక్కుకున్నారు. చైనాలో వచ్చింది కాబట్టి వారు తట్టుకోగలిగారు అదే భారతదేశంలో వస్తే శవాల గుట్టలు గా మిగులుతాయని చాలామంది మాట్లాడారు. కరోనా భయాన్ని పోగొట్టి ప్రజల్లో ధైర్యాన్ని నింపి కాపాడిన మహనీయుడు నరేంద్ర మోడీ గారు. వ్యాక్సిన్ తయారుచేసి భారత దేశ ప్రజలకి కాకుండా పక్క దేశాలకు కూడా అందించిన ఘనత మనది. స్థిరమైన పాలనను, ప్రపంచ పటం మీద గుర్తింపును తీసుకొచ్చిన గొప్ప నేత నరేంద్ర మోడీ . మానవత్వం ఉన్న నాయకుడు కాబట్టి కరోనా సమయం నుంచి 80 కోట్ల మందికి మనిషికి ఐదు కేజీల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నారు. మేము ఎవరికి గులంలము కాదు మా నిర్ణయాలు మేము తీసుకోగలమని సగర్వంగా ప్రకటించిన నాయకుడు నరేంద్ర మోడీ .





# నడుం సైజ్... బీ కేర్ ఫుల్..?

నడుం చుట్టుకొలత గురించి ఒక్కసారైన ఆలోచించారా..? తెలియకపోతే ఓసారి కొలిచి చూసుకోండి. ఇది చాలా ముఖ్యమైన కొలత. బరువు, రక్తపోటు, గ్లూకోజు మాదిరిగానే ఇదీ ఆరోగ్యాన్ని అంచనా వేయటానికి చాలా తోడ్పడుతుంది. ఫుడ్ చేంజెస్ నుంచి వర్కౌట్స్, తాగే డ్రింక్స్ అన్ని విషయాల్లోనూ మార్పులు చేసుకోవాలని చెబుతున్నారు నిపుణులు. వీటి వల్ల త్వరగా బరువు తగ్గి బెల్లీ కూడా తగ్గుతారని చెబుతున్నారు.





**ఒంట్లో కొలెస్ట్రాల్ సూచిక**

నడుం చుట్టుకొలత కొంతవరకు కడుపు లోపల, అవయవాల చుట్టూ పేరుకునే కొవ్వు మోతాదులనూ పట్టి చూపుతుంది. సాధారణంగా బొజ్జ ఎంత పెద్దగా ఉంటే ఇలాంటి కొవ్వూ అంతే ఎక్కువగానే ఉంటుంది. కొవ్వు ఎక్కువగా ఉండటం మంచిది కాదు. అవయవాల చుట్టూ పేరుకునే కొవ్వు ఇంకా హాని కలిగిస్తుంది. ఇది చాలారకాల తీవ్ర సమస్యల ముప్పు పెంచుతుంది.

**డేంజర్ ఎలా అంటే?**

బాడీలోని అవయవాల చుట్టూ ఉండే కొవ్వు విచ్ఛిన్నమైనప్పుడు రక్తంలోకి కొవ్వు ఆమ్లాలు పెద్దమొత్తంలో చేరుకుంటాయి. ఫలితంగా రక్తంలో కొలెస్ట్రాల్ మోతాదులు పెరుగుతాయి. గుండె జబ్బు, అల్జీమర్స్ వంటి జబ్బులు వచ్చే అవకాశమూ ఎక్కువవుతుంది. కొవ్వు మూలంగా కణాలు ఇన్సులిన్ హార్మోన్‌కు స్పందించటమూ తగ్గుతుంది. ఇది మధుమేహం తలెత్తటానికి దోహదం చేస్తుంది. పైగా అవయవాల చుట్టూ పేరుకునే కొవ్వుతో పుట్టుకొచ్చే కొన్ని ప్రొటీన్లు కణజాలాలు ఉబ్బటానికి, రక్తనాళాల లోపలి మార్గం సన్నబడటానికీ కారణమవుతుంది. దీంతో రక్తపోటు పెరుగుతుంది.

**అసలు ఎంత ఉండాలి?**

నడుం చుట్టుకొలత అందరికీ ఒకేలా ఉండాలనేమీ లేదు. కానీ చాలామందికి వర్తించే మార్గదర్శకాల ప్రకారం మహిళల్లో 35 అంగుళాలు, మగవారిలో 31.5 అంగుళాలు మించితే అవయవాల చుట్టూ కొవ్వు పేరుకుపోయిందనటానికి సూచికే అని చెప్పుకోవచ్చు. సహజంగా భారీ కాయం గలవారికి ఈ కొలతలు కాస్త ఎక్కువగా ఉన్నా ఇబ్బంది ఉండకపోవచ్చు. బొజ్జ చుట్టుకొలతను కచ్చితంగా కొలుచుకోవటం ముఖ్యం. టేపు తీసుకొని తిన్నగా నిల్చోవాలి. తుంటి ఎముకకు పైన, నడుం చుట్టూ.. అంటే బొడ్డు చుట్టూరా టేపును తిప్పి కొలవాలి. కడుపును లోపలికి లాక్కోవద్దు. విశ్రాంతిగా నిల్చొని, శ్వాస బయటకు వదిలినప్పుడు చుట్టుకొలత తీసుకోవాలి.

**జీవక్రియపై దెబ్బ...**

జీవక్రియ రుగ్మత (మెటబాలిక్ సిండ్రోమ్) లక్షణాల్లో బొజ్జ ఒకటి. ట్రైగ్లిజరైడ్లు, కొలెస్ట్రాల్, రక్తపోటు, గ్లూకోజుతో పాటు బొజ్జ పెరగటమూ జీవక్రియ రుగ్మతకు సూచికే. వీటిల్లో ఏ ఒక్కటి ఉన్నా తీవ్ర జబ్బులకు సంకేతంగా భావిస్తారు. ఒకవేళ మూడు, అంతకన్నా ఎక్కువ ఉన్నట్టయితే గుండె జబ్బు, మధుమేహం, పక్షవాతం ముప్పు పెరిగే ప్రమాదముంది.కొందరికి పెద్ద బొజ్జ ఉన్నా అవయవాల చుట్టూ పేరుకునే కొవ్వు తక్కువగా ఉండొచ్చు. అలాగే కొందరికి బొజ్జ లేకపోయినా లోపల కొవ్వు ఎక్కువగా ఉండొచ్చు.

**క్యాల్షియంతో కట్టు**

క్యాల్షియంతో మహిళల్లో లోపలి కొవ్వు కరిగే అవకాశముంది. కాబట్టి ఆకుకూరలు, పాలు, పెరుగు, మజ్జిగ, ఛీజ్, చేపల వంటివి తినటం మంచిది. అయితే వనస్పతి వంటి ట్రాన్స్‌ఫ్యాట్స్, శీతల పానీయాలకు దూరంగా ఉండాలి. ఇవి బొజ్జ పెరిగేలా చేస్తాయని గుర్తుంచుకోవాలి. రకరకాల పండ్లు, కూరగాయలు, పొట్టుతీయని ధాన్యాలు ఆహారంలో భాగం చేసుకోవాలి. ప్రొటీన్ కోసం పలుచటి కండ మాంసం, గుడ్లు తీసుకోవచ్చు. శాకాహారులైతే చిక్కుళ్లు, వెన్నతీసిన పాల ఉత్పత్తులు తినొచ్చు.


**ఫుడ్ చేంజ్..**

వ్యాయామంతో బరువు తగ్గినా తగ్గకపోయినా లోపలి కొవ్వు కరుగుతుంది. కండరాలూ పుంజుకుంటాయి. రోజుకు కనీసం అరగంట సేపు నడక, పరుగు, సైకిల్ తొక్కటం వంటివి చేసినా మంచి ఫలితం కనిపిస్తుంది. బరువులు ఎత్తటం, పుషప్స్, యోగా చేస్తే విశ్రాంతి తీసుకునే సమయంలోనూ కొవ్వు కరుగుతుంది. శారీరక శ్రమ అలవాటు లేనివారు, వృద్ధులు, జబ్బులతో బాధపడుతున్నవారు డాక్టర్ సలహా తీసుకున్నాకే వ్యాయామాలు ఆరంభించటం మంచిది. బరువు పెరగడం, తగ్గడం రెండూ కూడా మీ ఫుడ్‌పైనే ఆధారపడి ఉంటుంది. పండ్లు, కూరగాయల్ని మీ డైట్ లో చేర్చుకోండి. యాంటీ ఆక్సిడెంట్స్, డైటరీ ఫైబర్, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి. వీటితో పాటు నట్స్, మూలికలు, హోల్ గ్రెయిన్స్, లీన్ ప్రోటీన్, హెల్దీ ఫ్యాట్స్ తీసుకోవాలి.ఎలా తినాలంటే.. రోజుకు వేర్వేరు కూరగాయలను మూడు సార్లు , రెండు సార్లు పండ్లు తీసుకోండి. పిస్తాపప్పులు, దోసకాయ, పుచ్చకాయల్ని స్నాక్స్‌లా తీసుకోండి. వీటిని తినడం వల్ల వాటిలోని ఫైబర్ త్వరగా బరువు తగ్గేలా చేస్తుంది.

**వర్కౌట్స్ చేయాల్సిందే..**

నీరు తాగడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు. మీరు వర్కౌట్స్ చేస్తుంటే దీని వల్ల త్వరగా చెమట పట్టి ఎక్కువగా డీహైడ్రేట్ అవుతారు. కాబట్టి, కచ్చితంగా రెగ్యులర్‌గా నీరు ఎక్కువగా తీసుకోవడం మంచిది.

నీరు తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ బయటికి వెళ్ళిపోయి కణాల పనితీరు మెరుగ్గా ఉంటుంది. కాబట్టి, ఎక్కువగా నీరు తాగడం చాలా మంచిది.ముఖ్యంగా, సైడ్ ప్లాంక్స్, పుషప్స్, బేర్ క్రాల్, బ్రెంచ్ ప్రెస్ వర్కౌట్స్ చేయడం వల్ల త్వరగా బరువు తగ్గ తారు. ఈ వర్కౌట్స్ మీ కోర్ బలాన్ని పెంచుతాయి. పోశ్చర్‌ని మెరుగ్గా కనిపించేలా చేస్తాయి. మీ బాడీ మొత్తం కంటే అప్పర్ బాడీ వర్కౌట్ చేయడం చాలా ముఖ్యం. వీపు, భుజాలు, చెస్ట్‌కి ఉపయోగపడే వర్కౌట్స్ చేయండి. ఈ కండరాలపై పనిచేయడం వల్ల మజిల్‌కి చాలా మంచిది. మీ అప్పర్ బాడీ టోన్ అవుతుంది. దీంతో పాటు బెల్లీ తగ్గుతుంది. తీసుకునే కేలరీలను నిల్వ చేసి కేలరీలను ఖర్చు చేయాలంటే కచ్చితంగా వర్కౌట్ చేయాలి. మీ లైఫ్‌స్టైల్‌కి సరిపోయే ఇంట్రెస్టింగ్ వర్కౌట్ చేయండి. డ్యాన్స్, సైక్లింగ్, కిక్ బాక్సింగ్, రన్నింగ్, వాకింగ్, స్విమ్మింగ్, ఏవైనా గేమ్స్ ఆడొచ్చు. వారానికి 3 నుంచి 5 గంటల పాటు వర్కౌట్ చేయడం వల్ల టోన్డ్, ఫిట్ బాడీ మీ సొంతమవుతుంది.







## ఎంబ్రాయిడరీ నగలు..! ఫుల్ అట్రాక్షన్

చెవులకు జూకాలు, మెడలో హారాలు చేతులకు గాజులు, కాళ్లకు పట్టీలునడుముకు వడ్డాణాలు, వేళ్లకు ఉంగరాలు రంగులుగా, అల్లికలుగా..సంప్రదాయ కళ, ఆధునిక శైలి కలయికతో అభివృద్ధి చెందినవి ఎంబ్రాయిడరీ నగలు. సిల్క్ దారాలు, అద్దాలు, పూసలు, మెరిసే రాళ్లు, ప్యాచ్‌వర్క్‌తో రూపు కట్టిన ఈ నగలు అందరి చూపులను ఇట్టే కట్టడి చేస్తాయి. ఇట్టే కట్టిపడేసే ఫ్యాషన్ ట్రెండ్ అనుగుణంగా ఉన్నాయి.

లైట్ వెయిట్: సాధారణ గోల్డ్/ సిల్వర్ జ్యూవెలరీలతో పోలిస్తే ఈ ఆభరణాలు చాలా తేలికగా ఉంటాయి. వీటిలోనూ నెక్లెస్, ఇయర్ రింగ్స్, బ్రేస్‌లెట్స్, మాంగ్ టిక్కా, రింగ్స్,.... వివిధ రకాల మోడల్స్‌లో ఎంచుకోవచ్చు.

కస్టమైజ్డ్ : డిజైన్, రంగులు, శైలి ఎవరికి వారు ఎలా కావాలంటే అలా మార్చుకోవడానికి వీలుంటుంది. డ్రెస్‌ని బట్టి మోడల్‌ని, కలర్స్‌ని ఎంపిక చేసుకోవచ్చు.

వెరైటీ ఆఫ్ డిజైన్స్: మొఘల్, జర్దోసి, మిర్రర్ వర్క్, గుజరాతీ వర్క్... లాంటి అనేక శైలులను ఈ ఎంబ్రాయిడరీలో చూపవచ్చు.

పూర్తి ఎకో-ఫ్రెండ్లీ: సహజమైన వస్తువులతో తయారవడం వల్ల పర్యావరణానికి ఏ మాత్రం హానికరం కాదు.

వేడుకలకి అనుకూలం: సంప్రదాయ, ఇండో - వెస్ట్రన్ స్టైల్ డ్రెస్‌లకి ఇది సరైన ఎంపిక.

**సొంతంగా తయారీ!**

ఎంబ్రాయిడరీ హూప్‌ను కొనుగోలు చేసి, మల్టీ కలర్ దారాలు, ఫ్యాబ్రిక్ గ్లూతో నచ్చిన విధంగా తయారుచేసుకోవచ్చు. పర్యావరణహితమైన ఉత్పత్తులు కావడం, రీసైక్లింగ్ చేసే సదుపాయం కూడా ఈ ఆభరణాల తయారీలో చూపించవచ్చు.

**వేడుకకు తగిన ఆభరణం**

ఉపయోగించే మెటీరియల్‌స్‌ని బట్టి ఆభరణం ఉంటుంది కాబట్టి వేడుకను బట్టి డిజైన్‌ని ఎంచుకోవచ్చు.సిల్వర్, జరీ దారాలతో జర్దోజి, మొఘల్ వర్క్‌ని గ్రాండ్‌గా తీర్చిదిద్దవచ్చు. ఈ ఎంబ్రాయిడరీ చేసిన ఆభరణాలను సంప్రదాయ వేడుకలలో లెహంగాలు, శారీలకు ఎంచుకోవచ్చు.

కాథా అనే వర్క్ బెంగాలీ ఫోక్ ఎంబ్రాయిడరీ ఆర్ట్. రంగుల దారాలతో లైట్ వెయిట్ జ్యూవెలరీని రూపొందించవచ్చు. ఇవి ప్లెయిన్, ఇండోవెస్ట్రన్ డ్రెస్సులకు, కాటన్ చీరలకు బాగా నప్పుతాయి. గుజరాత్ కచ్ వర్క్, రాజస్థాన్ కళా శైలిని ప్రతిబింబించేలా పూలు, అద్దాలతో చేసిన ఎంబ్రాయిడరీ ఆభరణాలు సంప్రదాయ పండుగలు, ఆర్ట్ ఎగ్జిబిషన్లు, కాలేజీ ఫంక్షన్లు.. వంటి వాటిలో స్టైల్‌గా కనిపిస్తాయి. లేస్ మెటీరియల్‌తోనూ రంగు దారాలతో పూలు, ఆకులు కుట్టి, ఆభరణంగా ధరించవచ్చు. ఇవి ఎక్కువగా వెస్ట్రన్ డ్రెస్సులకు బాగా నప్పుతాయి

